క్లుప్తంగా

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



కమ్మనపల్లెలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

బైరెడ్డిపల్లె: వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమ్మనపల్లెలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన, దీనదయాళ్, అంత్యోద్యయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల్ యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, సర్పంచ్ రాజప్ప, వైద్యాధికారి విజయ్‌చంద్ర పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

బైరెడ్డిపల్లె: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బైరెడ్డిపల్లె శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా టి.శ్రీనివాసులు (బాపలనత్తం), ప్రధాన కార్యదర్శిగా ఏ.రాజేష్ (పీసీ గుంట), ట్రెజరర్‌గా ఎస్.శరవణన్ (కుప్పనపల్లె), ఉపాధ్యక్షులుగా ఎస్.గౌస్‌బాషా, అదనపు ప్రధాన కార్యదర్శిగా బావాజాన్, సీపీఎస్ మండల కన్వీనర్‌గా నాగరాజు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా కన్వీనర్ శశికుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మోహన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పీసీ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రమణ, రాష్ట్ర కౌన్సిలర్ ప్రకాష్ పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్‌తో వలంటీర్ మృతి



చిరంజీవి(ఫైల్)

సదుం: చికిత్స పొందుతూ వలంటీర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. చెరుకువారిపల్లె సచివాలయంలో వలంటీర్‌గా పనిచేస్తున్న ఉప్పరపల్లెకు చెందిన చిరంజీవి(30) కొంత కాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ లక్కీ డ్రా విజేతలు వీరే

పలమనేరు: నవంబర్ నెలకు సంబంధించి చౌడేపల్లె, అప్పినపల్లె రూట్లలో నడిచే ఆర్టీసీ సర్వీసులకు సంబంధించి గిఫ్ట్ బాక్స్‌ల టికెట్లను శుక్రవారం స్థానిక డిపోలో డీఎం స్వామి లక్కీ డ్రా తీశారు. విజేతలను ప్రకటించారు. చౌడేపల్లె మార్గంలో విజయ్, జగదీష్, మునీర్, అప్పినపల్లె మార్గంలో బబ్లూ ఎంపికైనట్టు చెప్పారు. విజేతలు తమ కార్యాలయంలో సంప్రదించి బహుమతులు పొందవచ్చని డీఎం తెలియజేశారు.

ప్రతి ఇంటికీ శుద్ధ జలం

- రూ.5 లక్షలతో ఆర్వో ప్లాంటు ప్రారంభంలో మంత్రి పెద్దిరెడ్డి
- ఆవులపల్లెలో నూతన సచివాలయ భవనం ప్రారంభం
- రూ.1.10 కోట్లతో సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ
- ఆలయాలు, మసీదులు, చర్చిలకు సోలార్ లైట్లు పంపిణీ



సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సోమల: పుంగనూరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. రూ. 43.63 లక్షలతో మండలంలోని ఎస్.నడింపల్లె పంచాయతీలో నిర్మించిన సచివాలయాన్ని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. అలాగే ఆవులపల్లె సమీపంలో రూ.1.10 కోట్లతో సోమేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ,పెద్ద ఉప్పరపల్లెలో పుంగనూరు డిపోకు చెందిన బస్సులు పెద్ద ఉప్పరపల్లె మీదగా నాయన పాకాల వయా చిత్తూరు సర్వీసు, పుంగనూరు, తమ్మినాయనిపల్లె మీదుగా కందూరు, కలికిరికి, పీలేరు మీదుగా తిరుపతి సర్వీసులను ఆయన ప్రారంభించారు.అనంతరం పేటూరు పంచాయతీ బోనమందలో రూ.5 లక్షలతో ఆర్వో ప్లాంట్ ప్రారంభించి అక్కడ వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రతి గ్రామానికి రక్షిత మంచి నీరు అందించడంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. గతంలో బోనమందలో విషజ్వరాలు ప్రబలడంతో వైద్యబృందంతో మెరుగైన వైద్య సేవలు అందించామని, తాగునీరు కలుషితమవడం వలనే విషజ్వరాలు ప్రబలాయని తెలుసుకుని ఇక్కడ ఆర్వో ప్లాంట్ మంజూరు చేశామన్నారు. అలాగే చిన్నకంపల్లె, బోనమంద, బసవపల్లె వద్ద గల వంతెన పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. పార్టీలకు, కులమతాలకతీతంగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించామని, అలాగే విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద సుమారు 2300 జబ్బులకు వైద్యసేవలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీనేనని స్పష్టం చేశారు. అనంతరం ఆలయాలు, మసీదులు, చర్చిలకు సోలార్ విద్యుత్ లైట్లను పంపిణీ చేశారు. గార్గేయ మునీశ్వరస్వామి ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.





పేటూరులో ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవంలో మంత్రి , దుర్గంకొండలో..

పరామర్శ

మార్గమధ్యంలో పెద్ద ఉప్పరపల్లె మాజీ సర్పంచ్ బషీర్ భార్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుండడంతో వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వాటర్ షెడ్ చైర్మన్ డిసెంబర్ రావు, సర్పంచులు వెంకటరమణ, జయరాం, కోదండ రాజు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శులు శీలం భాస్కర్, రవీంద్ర రెడ్డి, వేముల హరినాథ, పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్ వలీ, సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ జిలాని, నేతలు రమణారెడ్డి, సాంబయ్య, మంజునాథ, ఆటో ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, సూర్యనారాయణ, గురుప్రసాద్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని అయ్యావాండ్లపల్లె పంచాయతీ పెద్ద బెస్తపల్లెలో రూ3లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్‌ను శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి వ్యాఖ్యలపై మండిపాటు



మాజీ మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్న విద్యార్థి విభాగం నాయకులు

గంగవరం: విద్యారంగానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అయితే మాజీ మంత్రి అమరనాథరెడ్డి కువిమర్శలు చేయడం తగదని పలమనేరు విద్యార్థి విభాగం నాయకులు నాగేంద్రరెడ్డి, నరేష్ ఖండించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వారు మాట్లాడారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలన్న సదాశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడుతో స్కూళ్ల రూపురేఖలు మార్చివేశారన్నారు. చంద్రబాబు హయాంలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తే దానికి ప్రాణం పోసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. విద్యారంగంపై మరోసారి బురద జల్లే వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహేష్, సుభాష్, రాము, ముజ్జు, రంజిత్, మారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం



రొంపిచెర్లలో గడప గడపకు కార్యక్రమంలో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రొంపిచెర్ల: ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన రొంపిచెర్ల, గానుగచింత గ్రామ పంచాయతీలలో రెండవ విడత గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముత్యాలమ్మవీధిలో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎంపీపీ పైవిధంగా స్పందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, డీటీ వెంకటరమణారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీటీసీలు సిరాజున్నీషా, రమణమ్మ, సర్పంచ్ హేమలత, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొంగనపల్లెలో 'ఎమ్మెల్సీ పల్లె నిద్ర'



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న భరత్

రామకుప్పం: మండలంలోని కొంగనపల్లె పంచాయతీలో శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యకర్తలతో కలసి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో-కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక నేతలు అరవింద్, ప్రభాకర్ రెడ్డి, సుగుణప్ప, నాగరాజు, ఇంద్రప్ప పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట



నూతన భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



పెద్దపంజాణి : ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే

- ప్రభుత్వ నూతన భవనాల పరిశీలనలో ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: ప్రభుత్వం వైద్యరంగానికి కూడా అధిక ప్రాధాన్యతనిచ్చి కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని రీతిలో ఉత్తమ వైద్యసేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. శుక్రవారం పలమనేరులోని ఏరియా ఆసుపత్రిలో నూతన భవనాల నిర్మాణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అదనంగా రూ. 16 కోట్లతో అత్యాధునిక వసతులతో నూతన భవనాల నిర్మాణం పూర్తి కావొచ్చిందని, ఈ నెల 7న వీటిని మంత్రి పెద్దిరెడ్డితో కలిసి ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు. పలమనేరు ప్రజల దశాబ్దాల కల త్వరలో నెరవేరబోతోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌రెడ్డి, ఆసుపత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, వైద్యాధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం

పెద్దపంజాణి: మండలంలోని గుట్టూరులో నూతనంగా నిర్మించిన రామాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆలయంలో సీతా సమేత రామ లక్ష్మణుల చిత్రపటాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెంకటేగౌడ, పార్టీ నాయకులతో కలసి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎంపీపీ రెడ్డెప్ప, వైస్ ఎంపీపీ జీడీ బాబు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంపల్లి బాబు, మాజీ సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భరత్‌కు ఓ అవకాశం ఇవ్వండి



ముస్లిం మహిళకు సారె అందజేస్తున్న దుర్గ

కుప్పం: ఎమ్మెల్సీ అయిన తన భర్త భరత్‌కు ఈ పర్యాయం ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన సతీమణి దుర్గ కోరారు. శుక్రవారం కుప్పం మున్సిపాలిటీ 17, 18 వార్డుల్లో ఆమె పర్యటించారు. ముస్లిం మహిళలకు మహిళలకు చీర, పసుపు, కుంకుమ అందజేసి తన భర్తను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఏడుసార్లు కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబును గెలిపించినా ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసింది శూన్యమని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారు. ఈ పథకాలు కొనసాగాలన్నా, ప్రజలకు మరెంతో మేలు కలగాలన్నా మళ్లీ జగనన్నను సీఎంగా, భరత్‌ను తొలిసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ దేవకి, జగన్, నాయకులు రంగయ్య, ఆర్.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



కుప్పం: బస్టాండు ప్రాంగణంలో విద్యార్థుల మానవ హారం





పుంగనూరు ఏరియా ఆసుపత్రిలో.., చౌడేపల్లె: ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది





సదుం: ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది, పులిచెర్ల: కల్లూరులో..





రొంపిచెర్ల: హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది, గంగవరంలో..





పలమనేరు మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో.., రామకుప్పం: విజలాపురంలో..

పుంగనూరు: వరల్డ్ ఎయిడ్స్ డే పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బసవరాజ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయానందరాజు ఆధ్వర్యంలో పీయు స్వచ్ఛంద సంస్థ, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో ఐసీటీసీ కౌన్సిలర్ హిమవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. శ్రావణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి పట్టణంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బస్టాండు వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యశోదమ్మ, వైద్యాధికారి పవన్‌కుమార్ మాట్లాడారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ ఎలా సంక్రమిస్తుంది? దాని . పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సదుం: హెచ్ఐవీ నివారణకు అందరూ కృషి చేయాలని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గిరీష అన్నారు. మండల కేంద్రంలో వైద్య, ఆరోగ్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇదలా ఉంచితే, స్థానిక సీహెచ్‌సీకి చెందిన ఐసీటీసీ కౌన్సిలర్ బాలాజీ ఉత్తమ సేవలకు చిత్తూరులో పురస్కారం, ప్రశంసాపత్రం అందుకున్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లూరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించింది. మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ జానకీరావు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ శారద, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: గర్భవతులు ప్రసవించేలోపు రెండు పర్యాయాలు హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ వినయ్ అన్నారు. శుక్రవారం రొంపిచెర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మాట్లాడారు. విచ్చలవిడి శృంగారం, అసురక్షిత రక్తమార్పిడి, కలుషితమైన సిరంజిల వల్ల తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ సంక్రమించే అవకాశాలు ఉన్నాయన్నారు. దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సీహెచ్ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సూపర్‌వైజర్ పంకజ, ఎంఎల్‌హెచ్‌పీలు భారతి, గీతాశ్రీ, ఆరోగ్య సిబ్బంది గాయత్రి, వెంకటేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు: వైద్య ఆరోగ్యశాఖ, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాలు, ఐసీటీసీ, కోర్ స్వచ్ఛంద సంస్థలు శుక్రవారం పలమనేరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించాయి. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయశేఖరం మాట్లాడారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది వారి పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు ప్రశాంతి, నిరంజన్‌బాబు, సబ్‌యూనిట్ అధికారి జయశంకర్, ఐసీటీసీ కౌన్సిలర్లు శోభారాణి, రామచంద్ర, అస్లాం, ఎన్‌జీఓ సభ్యులు రమాదేవి, పద్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మదర్‌థెరిసా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గంగవరంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పం: కుప్పం నర్సింగ్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఎంఎఫ్‌సీ జూనియర్ విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం కుప్పం నర్సింగ్ విద్యార్థులు ఎయిడ్స్‌పై నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళాశాల వైస్ చైర్మన్ సాగర్‌రాజ్, ప్రిన్సిపల్ సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్రంతోపాటు వీర్నమల, విజలాపురం పీహెచ్‌సీ పరిధిలో వైద్యాధికారులు లోకేష్, రాజ్‌కుమార్ నాయక్, పూజిత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

గుడుపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ క్రాస్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ వెన్నెల మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరోసారి జగనన్నను ఆశీర్వదించండి

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు



పులిచెర్ల: దేవళంపేటలో పార్టీ జెండా ఎగుర వేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని దేవళంపేట సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అర్హులందరికీ అందించిన సంక్షేమ ఫలాలను దృష్టిలో ఉంచుకుని రాబోవు ఎన్నికల్లో మరోసారి జగనన్నను, వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఆ తర్వాత నాయకులు ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, నాగరాజ ప్రసాద్, సర్పంచ్ ఉష, గోవిందరెడ్డి, నరసింహులు, .ఎంపీటీసీ పోకల చంద్ర, దామోదర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంద్రాజుపల్లెలో..

గంగవరం: మండలంలోని గంద్రాజుపల్లె-2 పెద్దఉగిణి సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేసి పథకాల లబ్ధి, అభివృద్ధి వివరాల బోర్డును సచివాలయంలో ఆవిష్కరించి పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, వైస్ ఎంపీపీ ఆదాంబాషా, సర్పంచ్ మల్లికార్జున, జేసీఎస్ కన్వీనర్ వినోద్‌రెడ్డి, పంచాయతీ నాయకులు కిషోర్‌గౌడ, సచివాలయ కన్వీనర్లు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని లింగాపురం సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించి ఎంపీపీ రెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి మాట్లాడారు. వైస్ ఎంపీపీ జీడీబాబు, సింగిల్ విండో చైర్మన్ ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మండల అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలు గురుమూర్తి, శ్రీనివాసులు, సర్పంచ్ భాస్కర్, పార్టీ నాయకులు రాజారెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: మండలంలోని గొల్లచీమనపల్లెలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ జెండా జెడ్పీటీసీ ఆర్.కేశవులు ఎగురవేసి మాట్లాడారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ ఝాన్సీలక్ష్మి, ఎంపీటీసీ అభినవ్, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

వి.కోట: మండలంలోని కొంగాటం పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ యువరాజు మాట్లాడారు. పార్టీ జెండా, అభివృద్ధి సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ కమల్, ముఖ్యనేతలు సుధాకర్‌రెడ్డి, మురళి, తుకారాం, షామీర్, రామకృష్ణ, లతీఫ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ

మండలంలోని ఎస్.బండపల్లె పంచాయతీ బెల్లకుంట, ఆరిమాకులపల్లెలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ యువరాజు భూమిపూజ చేశారు.


ఇంటింటా ప్రచారం

పుంగనూరు: ఎంసీ.పల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లతో ప్రచారం చేశారు. ఇక, మున్సిపాలిటీలోని చెంగాలపురంలో ఇదే కార్యక్రమాన్ని చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్లు మనోహర్, సుప్రియ, కాళిదాసు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.

రూ.27కోట్ల సంక్షేమ లబ్ధి


చౌడేపల్లె: ఆమినిగుంట సచివాలయ పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రామమూర్తి, సర్పంచ్ సావిత్రమ్మ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ అంజిబాబు ఆధ్వర్యంలో ప్రగతి బోర్డును ఆవిష్కరించారు. నువ్వే మా నమ్మకం జగన్ బుక్ లెట్‌లను ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో రూ.27 కోట్లను ప్రజలు వివిధ సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి పొందారన్నారు. వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, నేతలు మల్లీశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజారెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పట్టణ సచివాలయాల కన్వీనర్ కోదండరామయ్య నిర్వహించారు. కౌన్సిలర్లు నాగరాజు, శ్యామ్‌సుందర్‌రాజు, సచివాలయ కన్వీనర్ అస్లాంబాషా, గృహసారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





గంగవరం: పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు, బైరెడ్డిపల్లె: గొల్లచీమనపల్లెలో..






పెద్దపంజాణి: లింగాపురంలో.., వి.కోట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



పుంగనూరు: ఎంసీ పల్లెలో నేతల ప్రచారం



చౌడేపల్లె: ఆమినిగుంటలో..